ప్రభాత
ఉదయం
తెలుగు దినపత్రిక



## హైదరాబాద్ అభ్యర్థి మాధవీలతకు ‘ప్రధాని ప్రశంసలు’

2లో..

సంపుటి: 1 | సంచిక: 363 | పేజీలు: 4 | వెల: రూ.3/- | సోమవారం 8 ఏప్రిల్ 2024 | ఎడిటర్: కోట్ల చంద్రకాంత్

# విభేదాలు వద్దు..



## కాంగ్రెస్ విజయానికి కృషి చేయాలి

### ఆ రెండు పార్టీల ప్రయత్నాలు ఫలించవు

### బీఆర్ఎస్ పనైపోయింది.. బీజేపీకి చెప్పేందుకేమీ లేదు

### సానుకూల వాతావరణాన్ని సద్వినియోగం చేసుకోవాలి

### సికింద్రాబాద్, వరంగల్ నియోజకవర్గాల సమీక్షలో సీఎం

హైదరాబాద్, ఏప్రిల్ 7 (ప్రభాత ఉదయం): రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ పనైపోయిందని, తాము చేసింది చెప్పి ఓట్లడిగేందుకు బీజేపీ దగ్గర ఏమీ లేదని రాష్ట్ర ముఖ్యమంత్రి, టీపీసీసీ అధ్యక్షుడు ఎ. రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. రానున్న లోక్‌సభ ఎన్నికల్లో ప్రజలను ఆకట్టుకునేందుకు ఆ రెండు పార్టీలు చేసే ప్రయత్నాలు ఫలించ బోవని చెప్పారు. ప్రస్తుతం రాష్ట్రంలో ఉన్న సానుకూల రాజకీయ వాతావరణాన్ని సద్వినియోగం చేసుకుని విజయం సాధించేందుకు కృషి చేయాలని కాంగ్రెస్ నేతలకు సూచించారు. ఆదివారం జూబ్లీ హిల్స్‌లోని తన క్యాంపు కార్యాలయంలో సికింద్రా బాద్, వరంగల్ లోక్‌సభ నియోజకవర్గాలకు చెందిన నాయకులతో ఆయన విడివిడిగా సమీక్ష నిర్వహించారు. పార్టీ అభ్యర్థులు దానం నాగేందర్, కడియం కావ్యలతో పాటు వరంగల్ జిల్లాకు చెందిన మంత్రి కొండా సురేఖ, ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, రేవూరి ప్రకాశ్‌రెడ్డి, యశస్వినిరెడ్డి, కె.ఆర్. నాగరాజు, గండ్ర సత్యనారాయణరావు, జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల విజయలక్ష్మి, సికింద్రాబాద్ లోక్‌సభ పరిధిలోని కాంగ్రెస్ నేతలు అజారుద్దీన్, విజయారెడ్డి, ఫిరోజ్‌ఖాన్, రోహిణ్‌రెడ్డి, ఆదం సంతోష్ తదితరులు హాజరయ్యారు. సికింద్రాబాద్ సమీక్షలో భాగంగా రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ గతంలో ఇక్కడ గెలిచిందని, ఇప్పుడు కూడా గెలవడం ద్వారా హైదరాబాద్ నగరంలో పార్టీకి పునర్వైభవం తీసుకురావాలని కో రారు. అసెంబ్లీ ఎన్నికల నాటికి, ఇప్పటికి పరిస్థితిలో మార్పు వచ్చిందని, జీహెచ్ఎంసీ పరిధిలో కాంగ్రెస్ బలం పెరిగినందున ఈ లోక్‌సభ పరిధిలోని అసెంబ్లీ నియోజకవర్గాల నేతలందరితో కలిసి సమన్వ యంతో ముందుకెళితే గెలుపు కష్టమేమీ కాదని చెప్పారు. హైదరాబాద్‌లో కూడా కాంగ్రెస్ పార్టీకి ఆదరణ ఉందని చెప్పేందుకు సికింద్రాబాద్ గెలుపు అవసరమని స్పష్టం చేశారు. వరంగల్ సమీక్ష సందర్భంగా.. సీనియర్ నేత, మాజీ ఉపముఖ్యమంత్రి కడియం శ్రీహరి కుమార్తె కావ్యను ఇక్కడి నుంచి బరి లో దింపుతున్నందున అన్ని అసెంబ్లీ నియోజక వర్గాల నాయకులు కష్టపడి పనిచేయాలని, కావ్య గెలుపును ప్రతిష్టాత్మకంగా తీసుకుని పనిచేయాలని సీఎం సూచించారు. అసెంబ్లీ నియోజకవర్గాల

..మిగతా 2లో



## బీఆర్ఎస్ పార్టీకి షాక్

### కాంగ్రెస్‌లో చేరిన మరో బీఆర్ఎస్ ఎమ్మెల్యే..

### శపథం నెరవేర్చుకున్న మంత్రి

### హస్తం గూటికి భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం

హైదరాబాద్, ఏప్రిల్ 7 (ప్రభాత ఉదయం): భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు గులాబీ పార్టీకి గుడ్‌బై చెప్పి కాంగ్రెస్ పార్టీలో చేరారు. పీసీసీ అధ్యక్షుడు, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి గారి సమక్షంలో ఆయన కాంగ్రెస్‌లో చేరారు. ఖమ్మం జిల్లాకు చెందిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆయనకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. వెంకట్రావుతో పాటు నియోజకవర్గానికి చెందిన పలువురు కీలక నేతలు కారు దిగి కాంగ్రెస్ గూటికి చేరారు. కాగా, తెల్లం వెంకట్రావు పార్టీ మార్పుపై ఎప్పట్నుంచో ఊహాగానాలు వస్తున్నాయి. నిజానికి కడియం, దానం కంటే ముందు ఆయనే పార్టీ మారుతారనే ప్రచారం జరిగింది. అసెంబ్లీ ఎన్నికల రిజల్ట్ వచ్చిన కాసేపటికే రేవంత్, పొంగులేటితో భేటీ అయినట్లు వార్తలు కూడా వచ్చాయి. అనంతరం అదంతా అబద్ధమని తెల్లం స్వయంగా క్లారిటీ ఇచ్చారు. ఆ తర్వాత మంత్రులు జిల్లాకు వచ్చిన సందర్భంలో వారిని వ్యక్తిగతంగా కలిశారు. సీఎం రేవంత్ రెడ్డిని కూడా ఫ్యామిలీతో వెళ్లి మీట్ అయ్యారు తుక్కుగూడ జనజాతర సభలో ఆయన పార్టీ మారుతారనే ప్రచారం జరిగింది. అయితే తాజాగా ఆయన కారు దిగి హస్తం గూటికి చేరుకున్నారు. అసెంబ్లీ ఎన్నికలకు ముందు తెల్లం పొంగులేటి ప్రధాన అనుచరుడిగా ఉన్నారు. ఆయనతో పాటే గులాబీ పార్టీకి గుడ్‌బై చెప్పి కాంగ్రెస్ పార్టీలో చేరారు. అయితే అక్కడ సిట్టింగ్ ఎమ్మెల్యేగా ఉన్న పొదెం వీరయ్యకు కాంగ్రెస్ టికెట్ కేటాయించటంతో తిరిగి బీఆర్ఎస్‌లో చేరి టికెట్ తెచ్చుకున్నారు. ఎన్నికల్లో వీరయ్యను ఓడించి బీఆర్ఎస్ తరపున ఎమ్మెల్యేగా గెలిచారు. ఖమ్మం నుంచి ఒక్క బీఆర్ఎస్ ఎమ్మెల్యేను కూడా అసెంబ్లీలో అడుగుపెట్టనివ్వనని ఎన్నికలకు ముందు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి శపథం చేశారు. జిల్లాలో క్లీన్ స్వీప్ సాధిస్తామన్నారు. అయితే అనుహ్యంగా ఆయన అనుచరుడైన తెల్లం బీఆర్ఎస్ అభ్యర్థిగా విజయం సాధించాడు. మ్మొత్తం 10 సీట్లకు గాను భద్రాచలం మినహా 9 స్థానాలను కాంగ్రెస్ కైవసం చేసుకుంది. తాజాగా తెల్లం కూడా కాంగ్రెస్‌లో చేరటంతో మంత్రి ఆనాడు చేసిన శపథం నెరవేరినట్లయింది.

### కాంగ్రెస్ కార్యకర్తలకు

## ఔట్‌సోర్సింగ్ ఉద్యోగాలు

### మంత్రి దామోదర రాజనర్సింహ హామీ



బాన్సువాడ, ఏప్రిల్ 7 (ప్రభాత ఉదయం): కామారెడ్డి జిల్లా బాన్సువాడలోని ప్రభుత్వ ఏరియా ఆస్పత్రిలో ఔట్‌సో ర్సింగ్ ఉ ద్యోగాలలో కాంగ్రెస్ కార్యకర్తలకు అవకాశం కల్పిస్తామని ఆరోగ్య శాఖ మంత్రి దామోదర నర్సింహ హామీ ఇచ్చారు. బాన్సువాడలో ఆదివారం నిర్వహించిన కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్సార్ హయాంలో లింగాయత్‌లను ఓబీసీ జాబితాలో చేర్చారన్నారు. ప్రస్తుతం అన్ని కులాలకు కార్పొరేషన్‌లు ఏర్పాటు చేసిన ఘనత సీఎం రేవంత్‌రెడ్డికి దక్కిందన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో జహీరాబాద్ ఎంపీగా కాంగ్రెస్ అభ్యర్థి సురేష్ షెట్కార్‌ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీ అభ్యర్థి సురేశ్ షెట్కార్, డీసీసీ అధ్యక్షుడు కైలాస్ శ్రీనివాస్ పాల్గొన్నారు.



### కేసీఆర్, కేటీఆర్‌వి

## పచ్చి అబద్ధాలు

### 20 లక్షల ఎకరాలు ఎండిపోయాయంటూ తప్పుదోవ పట్టిస్తున్నారు: చిన్నారెడ్డి

హైదరాబాద్, ఏప్రిల్ 7 (ప్రభాత ఉదయం): రాష్ట్రంలో 20 లక్షల ఎకరాలు ఎండిపోయాయంటూ బీఆర్ఎస్ పార్టీ అధి నేత కేసీఆర్, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ లు పచ్చి అబద్ధాలు చెబుతున్నారని తెలంగాణ రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్య క్షు డు డాక్టర్ జి.చిన్నారెడ్డి ఆరోపించారు. గత వర్షాకా లంలో తక్కువ వర్షపాతం ఉండటం వల్ల సుమారు రెండు లక్షల ఎకరాల వరకు ఎండిపోయి ఉంటా యని, కానీ వాటిని ఎక్కువగా చూపుతూ రైతులను తప్పు దోవ పట్టిస్తున్నారని విమర్శించారు. ఆదివారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో తెలంగాణ వ్యవసాయ శాఖ విశ్రాంత అధికారుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సదస్సు జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ వ్యవసాయ అధికారుల సంక్షేమ సంఘం చైర్మన్, రిటైర్డ్ సంయుక్త వ్యవసాయ సంచాలకులు భోమిరెడ్డి కృపాకర్‌రెడ్డి జన్మది నాన్ని పురస్కరించుకుని

..మిగతా 2లో

### కంటోన్మెంట్ ఉప ఎన్నిక

## అభ్యర్థిగా నివేదిత

2






### ప్రకటించిన కేసీఆర్.. సాయన్న ఫ్యామిలీకే ఛాన్స్



## మెట్రో ప్రయాణికులకు షాక్

### రాయితీ, హాలిడే కార్డులు రద్దు

2




## భాజాపాకు 300కు పైగా సీట్లు

### తెలంగాణలో తొలి లేదా రెండో స్థానం: ప్రశాంత్ కిషోర్



హైదరాబాద్, ఏప్రిల్ 7 (ప్రభాత ఉదయం): ఏప్రిల్ 7(ప్రభాత ఉదయం) రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో అధికార, విపక్ష పార్టీల గెలుపోటములపై ప్రముఖ ఎన్నికల వ్యూహకర్త ప్రశాంత్ కిశోర్ కీలక వ్యాఖ్యలు చేశారుఅధికార భాజపాకు300కు పైగా సీట్లు వస్తాయని అంచనా వేశారు. తూర్పు, దక్షిణ భారతంలోనూ ఆ పార్టీ సీట్లు, ఓట్లశాతం పరంగా గణనీయమైన పురోగతి కనబరుస్తుందని తెలిపారు. వార్తాసంస్థ పీటీఐ ఎడిటర్లకు ఆదివారం ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన తన అభిప్రాయాలను పంచుకున్నారు.

**తెలంగాణలో తొలి లేదా రెండో స్థానంలో..**

ప్రస్తుతం దేశంలో భాజపాకు తిరుగులేని ఆధిపత్యం ఉందని కిశోర్ తెలిపారు. అయినప్పటికీ.. ఆ పార్టీ, ప్రధానమంత్రి మోదీని అధిగమించడం అసాధ్యమేమీ కాదని చెప్పారు. భాజపాను అడ్డుకునేందుకు ప్రతిపక్షానికి అవకాశాలు ఉండేవని.. కానీ, బద్ధకం, తప్పుడు వ్యూహాలతో వాటిని కాలదన్నుకుందని విశ్లేషించారు. ఈసారి ఎన్నికల్లో తెలంగాణలో భాజపా అత్యధిక స్థానాల్లో విజయం సాధిస్తుందని, మొదటి లేదా రెండో స్థానంలో నిలిచే అవకాశం ఉందన్నారు.

# మెట్రో ప్రయాణికులకు షాక్

## రాయితీ, హాలిడే కార్డులు రద్దు..

హైదరాబాద్, ఏప్రిల్ 7 (ప్రభాత ఉదయం): హైదరాబాద్‌లో ప్రజా రవాణాలో రైలు ప్రధాన మార్గంగా మారింది. ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా తక్కువ సమయంలో ప్రజలు తమ గమ్యస్థానాలకు చేరుకుంటున్నారు. ఉదయం, సాయంత్రం, సెలవు దినాల్లో మెట్రోలో ప్రయాణికులు కిక్కిరిసిపోతున్నారు. ఇక గత కొన్ని రోజులుగా ఎండలు మండుతుండటంతో ప్రజలు మెట్రో బాట పట్టారు. అయితే ప్రయాణికులను చూసి అధికారులు అవాక్కయ్యారు. మెట్రో కార్డుపై 10 శాతం రాయితీని ఎత్తివేసిన అధికారులు రూ.59 హాలిడే కార్డును పూర్తిగా రద్దు చేశారు. దీంతో మెట్రో యాజమాన్యం తీరుపై ప్రయాణికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇదిలా ఉండగా గతేడాది ఏప్రిల్‌లో కూడా మెట్రో అధికారులు రాయితీలను ఎత్తివేశారు. రద్దీ సమయాల్లో డిస్కౌంట్ పూర్తిగా రద్దు చేయబడుతుంది. తాజాగా మరోసారి అదే విధానాన్ని అమలు చేస్తున్నారు. ఈ నిర్ణయంతో వేసవికి కూల్ జర్నీ చేద్దామనుకున్న ప్రయాణికులకు ఊహించని షాక్ తగిలింది. ఉదయం 6 గంటల నుంచి 8 గంటల వరకు, రాత్రి 8 గంటల నుంచి అర్ధరాత్రి వరకు ఇచ్చే 10 శాతం రాయితీ కూడా తొలగించబడింది. అయితే ఎండల తీవ్రతతో మెట్రో రైలుకు డిమాండ్ పెరగడంతో రాయితీలను రద్దు చేస్తూ నిర్ణయం తీసుకున్నట్లు అధికారులు ప్రకటించారు. మెట్రో రైలు అధికారుల నిర్ణయంపై ప్రయాణికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రయాణికుల జేబులకు చిల్లులు పెట్టే నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. రాయితీలను పునరుద్ధరించాలని కోరారు. రాయితీలను రద్దు చేయడంతో.. మెట్రో అధికారుల తీరుపై ప్రయాణికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు ప్రయాణికుల సంఖ్య పెరగడంతో కోచ్‌ల సంఖ్యను డిమాండ్ చేస్తున్నారు.







# హైదరాబాద్ అభ్యర్థి మాధవీలతకు 'ప్రధాని ప్రశంసలు'

న్యూఢిల్లీ, ఏప్రిల్ 7 (ప్రభాత ఉదయం): లోక్‌సభ ఎన్ని కల్లో హైదరాబాద్ బీజేపీ అభ్య ర్థిగా పోటీ చేస్తున్న మాధవీల తకు ప్రధాని నరేంద్ర మోదీ అభినందనలు తెలిపారు. తాజాగా ఓ టీవీలో నిర్వహించే ఆప్‌కీ అదాలత్ కార్యక్రమంలో మాధవీలత పాల్గొ న్నారు. ఈ కార్యక్రమంలో వ్యాఖ్యాత రజత్‌శర్మ ప్రశ్నలకు మాధవీలత ఇచ్చిన సమాధానాలు అసాధరణమైనవని, చాలా దృఢమైన అంశాలు ప్రస్తావించారని, తర్కంతో మాట్లాడారని ప్రధాని ప్రశంసించారు. ఈ కార్య క్రమాన్ని అందరూ వీక్షించాలంటూ ప్రధాని మోదీ ఆదివారం ఎక్స్‌లో పోస్టు చేశారు. కార్యక్రమంలో భాగంగా ఇటీవల మేడ్చల్ జిల్లా చెంగిచర్లలో రెండు గ్రూపుల మధ్య ఘర్షణ మొదలు.. ఒకప్పుడు సంతోష్‌నగర్‌లో తన ఇల్లు వర్షపు నీటిలో మునిగిపోయిన ఘటన వరకు పలు అంశాలను మాధవీలత గుర్తుచేసుకున్నారు. తన చిన్నతనంలో హైదరాబాద్‌లో మత ఘర్షణలు ఎంత భయానక వాతావ రణం సృష్టించేవో తెలిపారు. మత ఘర్షణలకు, రాజకీయ కక్షలకు పెద్దగా తేడాలేదన్నారు. హైదరా బాద్ నగరం లక్షలాది మందికి ఐటీలో ఉపాధి కల్పిస్తున్నప్పటికీ నియోజకవర్గ ప్రజల భాగస్వా మ్యం ఒకశాతం కూడా ఉండడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.



# విభేదాలు వద్దు..

మొదటి పేజీ తరువాయి...

వారీగా సమీక్ష సమావేశాలు నిర్వహించాలని, బూత్ స్థాయి నుంచి కేడర్‌ను ఎన్నికలకు సిద్ధం చేయాలని చెప్పారు.

### నేడు కొడంగల్‌కు సీఎం

సీఎం రేవంత్‌రెడ్డి సోమవారం తన సొంత నియో జకవర్గమైన కొడంగల్‌కు వెళ్లనున్నారు. లోక్‌సభ ఎన్నికల సన్నద్ధతలో భాగంగా అసెంబ్లీ నియోజక వర్గ పరిధిలోని మండలాల వారీగా ఆయన సమీక్ష నిర్వహించనున్నారు. ఈ సమావేశం తర్వాత సా యంత్రానికి ముఖ్యమంత్రి హైదరాబాద్ చేరుకుంటారని సీఎంవో వర్గాల ద్వారా తెలిసింది.



రాజేంద్రనగర్ ఎన్ ఐ ఆర్ డి చౌరస్తా నుండి ప్రచారం ప్రారంభించిన బిజెపి నాయకులు

# చేవెళ్లలో కాషాయం జెండా ఎగరడం ఖాయం

## బిజెపి రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి వైస్ శ్రీధర్

రాజేంద్రనగర్, ఏప్రిల్ 7(ప్రభాత ఉదయం) చేవెళ్ల లో కాషాయం జెండా ఎగరడం ఖాయమని బిజెపి రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి వై శ్రీధర్ అన్నారు. ఆదివారం పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా రాజేంద్రనగర్ డివిజన్ లో బీజేపీ చేవెళ్ల పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి గెలుపే ధ్యేయంగా రాజేంద్రనగర్ అంబెద్కర్ నగర్ కాలనీ, మాణిక్యమ్మ కాలనీ లో బిజెపి నాయకులు, మహిళా నాయకురాల్లు ప్రచార నిర్వహించారు . ఈ సందర్భంగా వై శ్రీధర్ మాట్లాడుతూ... ప్రధాని నరేంద్ర మోడీ గత పది ఏళ్లలో దేశ ప్రగతి కోసం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు చూసి ప్రజలు మరోసారి బిజెపిని గెలిపించడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలు పేద ప్రజల అభ్యున్నతికి ఎంతో దోహదపడుతున్నాయన్నారు. ఈ కార్యక్రమం లో బిజెపి రాజేంద్రనగర్ అసెంబ్లీ కన్వీనర్ పి మల్లేష్ యాదవ్,దళిత మోర్చ రాష్ట్ర నాయకులు కోరని సదానందం, బిజెపి మహిళా మోర్చా రంగారెడ్డి జిల్లా కార్యదర్శి ఎం వనితారెడ్డి, నాయకురాలు నాగమణి,జిల్లా నాయకులు ఎం శ్రీనివాస్ గౌడ్,డివిజన్ అధ్యక్షురాలు స్వప్న, డివిజన్ బిజెపి అధ్యక్షులు జి బాబురావు, బాలకృష్ణ, జగన్,నాయకులు, కార్యకర్తలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.



# మాదిగలను మోసం చేస్తున్న కాంగ్రెస్

## ఊరూరా కాంగ్రెస్ నేతలను అడ్డుకోవాలి : మంద కృష్ణ

మిర్యాలగూడ, ఏప్రిల్ 7 : కాంగ్రెస్ మాదిగలకు తీరని అన్యాయం చేస్తున్నదని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణమాదిగ విమర్శించారు. రాష్ట్రంలో మాదిగలకు రిజర్వు అయిన లోక్‌సభ సీట్లను మాలలకు కేటాయించడం సరికాదన్నారు. ఆదివారం ఆయన మిర్యాలగూడలో మాట్లాడుతూ.. మాదిగలు కాంగ్రెస్‌ను ప్రధాన శత్రువుగా భావించాలని సూ చించారు. బీసీలు సైతం కాంగ్రెస్‌ను నమ్మడం లేదని పేర్కొన్నారు. కాంగ్రెస్ నాయకులు మాదిగ పల్లెల్లోకి వస్తే అడ్డుకోవాలని పిలుపునిచ్చారు. తన రాజకీయ ఎదుగుదలకు మాదిగలే కారణమన్న సీఎం రేవంత్‌రెడ్డికి మాదిగలపై ప్రేమ లేదని విమర్శించారు.



రాజేంద్రనగర్ అంబేద్కర్ బస్తీలో కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరిస్తూ కమలం గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థిస్తున్న బిజెపి నాయకులు

# కేసీఆర్‌లానే రేవంత్ మాట తప్పారు

## తానూ ఫోన్ ట్యాపింగ్ బాధితుడినేనన్న ఈటల



హైదరాబాద్, ఏప్రిల్ 7(ప్రభాత ఉదయం) కాంగ్రెస్ పార్టీపై తీవ్ర విమర్శలు గుప్పించారు మాజీ మంత్రి, మల్కాజిగిరి బీజేపీ ఎంపీ అభ్యర్థి ఈటల రాజేందర్. మల్కాజిగిరిలో నిర్వహించిన 'మీట్ ది ప్రెస్' కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. ప్రతిపక్షాల సూచనలను ప్రభుత్వాలు పాటించాలన్నారు. మాజీ సీఎం కేసీఆర్‌లానే తాజా సీఎం రేవంత్ రెడ్డి కూడా ప్రజా సమస్యలు పట్టించుకోవడం లేదని విమర్శించారు. సీఎం రేవంత్ రెడ్డి రూ.2 లక్షల రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చి, ఇప్పటివరకు నెరవేర్చలేదని ఈటల రాజేందర్ కాంగ్రెస్‌పై ధ్వజమెత్తారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీజేపీని ముట్టుకుంటారా? అని ఆ పార్టీ మల్కాజిగిరి ఎంపీ అభ్యర్థి ఈటల రాజేందర్ ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి ఎంపీగా ప్రాతినిథ్యం వహించిన మల్కాజిగిరిలో ఒక్క ఎమ్మెల్యేను కూడా గెలిపించుకోలేదన్నారు. ప్రధాని మోడీని పెద్దన్న అన్న సీఎం రేవంత్ రెడ్డి.. వెంటనే మళ్లీ మోడీ ఏంటీ అని మాట్లాడటం సరికాదని ఈటల ఆగ్రహం వ్యక్తం చేశారు. అసెంబ్లీ ఎన్నికల్లో తమకింత మెజార్టీ వచ్చి, అరుదైన అవకాశం వస్తుందని కాంగ్రెస్ నాయకులు అనుకోలేదని తెలిపారు. కేసీఆర్ హయాంలో ఇచ్చిన రూ.లక్ష రుణమాఫీ ఇప్పటికీ రాలేదని మండిపడ్డారు. మహాలక్ష్మీ పేరిట నగదు సాయం అమలు కావడం లేదన్నారు ఈటల రాజేందర్. రైతు భరోసా, కౌలు రైతులకు సాయం రైతులకు బోనస్ ఇస్తామన్నారు కానీ, ఇప్పటి వరకు పట్టించుకోలేదన్నారు. కడియం శ్రీహరిని దళితుడు కాదన్న రేవంత్ రెడ్డి.. మళ్లీ అతని కుమార్తెకు టికెట్ ఎలా ఇస్తారని నిలదీశారు. ఫోన్ ట్యాపింగ్‌లో మొదటి బాధితున్ని తానేనని ఈటల రాజేందర్ స్పష్టం చేశారు. తమ కుటుంబ సభ్యులందరి ఫోన్లు ట్యాప్ చేశారని, కొన్ని సంసారాలు కూడా ఫోన్ ట్యాపింగులతో పాడయ్యాయని ధ్వజమెత్తారు. ఫోన్ ట్యాపింగ్‌పై సమగ్ర చర్చ జరపాలన్నారు. రాజీనామా చేయకుండా పార్టీ మారిన వారు వెంటనే అనర్హులవుతారని చెప్పిన రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ నేతలు.. ముగ్గురు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను ఎలా తీసుకుందని ఈటల రాజేందర్ ప్రశ్నించారు. కేంద్రంలో అధికారంలోకి రాలేని కాంగ్రెస్, హామీలు ఎలా అమలు చేస్తుందన్నారు. రాష్ట్ర ప్రజలను వంచించడానికే గ్యారెంటీలు ప్రకటించిందని విమర్శించారు. ఎవరెన్ని కుట్రలు చేసినా, ఎన్నికల్లో బీజేపీదే విజయమని ఈటల ధీమా వ్యక్తం చేశారు. కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చేది లేదన్నారు ఈటల. తెలంగాణలో 17 సీట్లు గెలిచినా.. కాంగ్రెస్ 60 ఎంపీ స్థానాలకు మించదు. తెలంగాణలో 17 సీట్లు గెలిచి రాహుల్ ప్రధాని ఎలా అవుతారు? అధికారంలోకి రాలేని కాంగ్రెస్, హామీలు ఎలా అమలు చేస్తుందని ఈటల రాజేందర్ ప్రశ్నించారు. తెలంగాణ ప్రజలను వంచించడానికే కాంగ్రెస్ హామీలు ఇచ్చిందని ధ్వజమెత్తారు.

# కంటోన్మెంట్ ఉప ఎన్నిక అభ్యర్థిగా నివేదిత

## ప్రకటించిన కేసీఆర్.. సాయన్న ఫ్యామిలీకే ఛాన్స్

హైదరాబాద్, ఏప్రిల్ 7 (ప్రభాత ఉదయం): సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఉప ఎన్నికకు బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిని ఖరారు చేసింది. దివంగత నేత సాయన్న కూతురు నివేదితను తమ అభ్యర్థిగా బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ప్రకటించారు. దివంగత ఎమ్మెల్యే లాస్య నందింత చెల్లెలు ఈ నివేదిత. కంటోన్మెంట్ ఎమ్మెల్యే లాస్య నందిత ఆకస్మిక మరణంతో ఈ స్థానం ఖాళీ అయి ఉప ఎన్నిక అనివార్యమైంది. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పార్టీ ముఖ్యనేతలతో ఎర్రవెల్లిలోని తన ఫామ్ హౌస్‌లో ఆదివారం భేటీ అయ్యారు. వరంగల్ ఎంపీ స్థానంతో పాటు, కంటోన్మెంట్ ఎమ్మెల్యే అభ్యర్థి ఎంపికపై పార్టీ కీలక నేతలతో కేసీఆర్ చర్చించారు. ఈ భేటీలో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీష్ రావు, మల్కాజిగిరి ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి, మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, దివంగత ఎమ్మెల్యే లాస్య నందిత (కంటోన్మెంట్) కుటుంబసభ్యులు హాజరయ్యారు.

### సిట్టింగ్ ఎమ్మెల్యేలుగా తండ్రి, కూతురు మృతి

లాస్య నందిత 2023 తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలలో SC రిజర్వ్ నియోజకవర్గమైన సికింద్రాబాద్ కంటోన్మెంట్ నుంచి బీఆర్ఎస్ అభ్యర్థిగా బరిలోకి దిగారు. సమీప ప్రత్యర్థి గణేష్ పై నందిత విజయం సాధించారు. లాస్య నందిత తండ్రి, జి. సాయన్న సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఎమ్మెల్యేగా సేవలు అందించారు. సిట్టింగ్ ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో దురదృష్టవశాత్తూ ఫిబ్రవరి 2023లో సాయన్న మరణించారు. గత ఏడాది నవంబర్ నెలాఖరులో జరిగిన ఎన్నికల్లో ఇదే స్థానం నుంచి విజయం సాధించిన లాస్య నందిత రోడ్డు ప్రమాదంలో చనిపోవడం తెలిసిందే.

# కేసీఆర్, కేటీఆర్‌వి పచ్చి అబద్ధాలు

మొదటి పేజీ తరువాయి...

ఆత్మీయ సత్కారం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న చిన్నారెడ్డి మాట్లాడుతూ, రానున్న పార్ల మెంటు ఎన్నికలలో లబ్ధిపొందేందుకు రైతులను, ప్రజలను ప్రతిపక్షాలు తప్పు దారి పట్టిస్తున్నాయని విమర్శించారు. రైతులకు గిట్టుబాటు ధర కల్పించేందుకు తమ ప్రభుత్వం కృషి చేస్తుందని, వ్యవసాయం, వ్యవసాయ అనుబంధ సంస్థల అభివృద్ధికి తమవంతుగా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. తెలంగాణ విశ్రాంత వ్యవసాయ శాఖ అధికారుల సంక్షేమ సంఘం అధ్యక్షులు డాక్టర్ రంగారెడ్డి అధ్యక్షతన జరిగి న ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్, తెలంగాణ వ్యవసాయ అధికారుల సంఘం అధ్యక్షులు డాక్టర్ వైద్యనాథ్, ప్రధాన కార్యదర్శి జి. కృపాకర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ కపిలవాయి దిలీప్‌కు మార్, రిటైర్డ్ ఐఏఎస్ అధికారి సి.ఆర్.బిస్వాల్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం కృపాకర్‌రెడ్డి దంపతులను ఘనంగా సత్కరించారు.

# గంజాయి “దొంగల “హాల్ చల్

## శంషాబాద్ లో స్వైర విహారం.. సూపర్వైజర్ పై దాడి.. పరిస్థితి విషమం

శంషాబాద్, ఏప్రిల్ 7(ప్రభాత ఉదయం) హైదరాబాద్ శివారు లోని శంషాబాద్ వద్ద ఇద్దరు దోపిడి దొంగలు బీభత్సం సృష్టించారు. పట్టపగలు ఓ కాలనీ కమ్యూనిటీ హాల్లో జొరబడ్డ దొంగలు అడ్డుకోబోయిన యువకుడి పై కత్తితో దాడి చేసి తప్పించుకొని పారిపోయారు. దోపిడి దొంగల దాడిలో తీవ్రంగా గాయపడ్డ నాగేంద్ర అనే యువకుడు ప్రస్తుతం చావు బతుకుల మధ్యన ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. పెను సంచలనం సృష్టించిన ఈ ఘటన శంషాబాద్ ఆర్జీఐఏ పోలీస్ స్టేషన్ పరిధిలోని సంపత్ నగర్ లో చోటుచేసుకుంది. బాధితుల కథనం ప్రకారం ఈ ఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయ రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని సంపత్ నగర్ లో పట్టపగలు బైక్ పై వచ్చిన ఇద్దరు దుండగులు శంషాబాద్ సదరన్ ప్యారడైజ్ సంపత్ నగర్ కమ్యూనిటీ హాల్ లో ఎవరూ లేని సమయంలో లోనికి ప్రవేశించిన దొంగలు చోరీకి ప్రయత్నిస్తున్న సమయంలో అక్కడికి చేరుకున్న సూపర్వైజర్ జూటూరి నాగేంద్ర అనే యువకుడు... వారిని అడ్డుకోవడానికి ప్రయత్నించాడు. అంతే రెచ్చిపోయిన దొంగలు తమ చేతిలో ఉన్న పదునైన ఆయుధంతో నాగేంద్ర తలపై బాధడం తో అతడు అక్కడికక్కడే స్పృహ తప్పి పడిపోయాడు.ఇంతలోనే తేరుకున్న దొంగలు... బైక్ పై పలాయనం చిత్తగించారు. దొంగల దాడిలో తీవ్రంగా గాయపడ్డ నాగేంద్ర పరిస్థితి ప్రస్తుతం విషమంగా ఉంది. ఘటనా స్థలానికి చేరుకున్న కుటుంబ సభ్యులు... గాయపడ్డ నాగేంద్రను శంషాబాద్ లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు.అయితే నిందితులు బైక్ పై పారిపోతున్న దృశ్యాలు స్థానిక సీసీ కెమెరాలు రికార్డు అయ్యాయి. సీసీ కెమెరాలో రికార్డు అయిన నిందితుల దృశ్యాలను బట్టి చూస్తే దుండగులు చిల్లర దొంగలుగా పోలీసులు అనుమానిస్తున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసిన శంషాబాద్ ఆర్జీఐఏ క్రైమ్ పోలీసులు.... పరారీలో ఉన్న నిందితుల కోసం గాలిస్తున్నారు.



పారిపోతున్న దుండగులు



దాడిలో గాయాలపాలైన సూపర్వైజర్

## ఘనంగా రాజేంద్రనగర్ ఆదర్శ విద్యాలయ

# హైస్కూల్ గ్రాడ్యుయేషన్ డే సెలబ్రేషన్స్



చిన్నారులకు గ్రాడ్యుయేషన్ సర్టిఫికెట్లను అందజేస్తున్న వివిధ పాఠశాలల కరస్పాండెంట్లు



అతిథులకు సన్మానం



డాక్టర్ ఎస్ అమరేందర్ కు సన్మానం చేస్తున్న జి. శరవన్ కుమార్



అతిథులకు సన్మానం



భారతదేశం గొప్పతనాన్ని చాటుతూ......



చిన్నారుల నృత్యాలు



నృత్యాలు



నృత్యాలు

బుద్వేల్, ఏప్రిల్7(ప్రభాత ఉదయం) : రాజేంద్రనగర్ ఆదర్శ విద్యాలయ హై స్కూల్ గ్రాడ్యుయేషన్ సెలబ్రేషన్స్ శనివారం రాత్రి రాజేంద్రనగర్ శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం మైదానంలో ఘనంగా జరిగాయి . పాఠశాల కరస్పాండెంట్ జి శరవన్ కుమార్ – జి కళ్యాణి ల ఆధ్వర్యంలో ఈ వేడుకలు జరిగాయి . పాఠశాలకు చెందిన విద్యార్థిని విద్యార్థులు చేపట్టిన సాంస్కృతిక కార్యక్రమాలు తల్లిదండ్రులను , చూపరులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. రైతుల కష్టాలు , దేశానికి వారు అందిస్తున్న సేవలను గురించి ఎంతో చక్కగా వివరిస్తూ నృత్యాలు చేశారు. చెట్లను నరకడం వల్ల కలిగే అనర్థాలను నాటకంలో వివరించారు. తల్లిదండ్రుల గొప్పదనం చాటే పాటలపై విద్యార్థులు చేసిన ప్రదర్శన అందరిని ఆలోచింపజేసింది . ప్రాథమిక తరగతులు పూర్తి చేసుకున్న విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ డే సర్టిఫికెట్లు , మెడల్స్ ను అందజేశారు. గ్రాడ్యుయేషన్ డే లో విద్యార్థులు కోర్టు ధరించి ఎంతో చక్కగా కనిపించారు.

**విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తున్నాం: జి శరవన్ కుమార్**

ఆదర్శ విద్యాలయలో విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తున్నామని పాఠశాల కరస్పాండెంట్ జి శరవన్ కుమార్ తెలిపారు. చదువుతోపాటు ఇంగ్లీష్, సైన్స్ కు సంబంధించిన అనేక అంశాలపై విద్యార్థులను తీర్చిదిద్దుతున్నామన్నారు. స్పోకెన్ ఇంగ్లీష్ లాంటి ప్రత్యేక తరగతులను నిర్వహిస్తూ విద్యార్థులను పోటీ ప్రపంచంలో తట్టుకునే విధంగా చైతన్య పరుస్తున్నామని తెలిపారు.

**విద్యార్థులు ఉన్నత శిఖరాలకు చేరుకోవాలి : డాక్టర్ సుల్తాన్ అమరేందర్**

విద్యార్థులు ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని వారి తల్లిదండ్రులు కోరుకుంటారని, ఆ మార్గంలో పాఠశాల స్థాయిలో విద్యార్థులు బాగా చదువుకొని తల్లిదండ్రులు కన్న కలలను నిజం చేయాలని ప్రముఖ చిన్నపిల్లల వైద్య నిపుణులు డాక్టర్ సుల్తాన్ అమరేందర్ అన్నారు. చిన్నారులు ప్రదర్శిస్తున్న నృత్యాలు చూస్తుంటే ముచ్చటేస్తుందన్నారు. చిన్నారుల్లో ఎంతో నైపుణ్యం ఉంటుందని అది వారి చదువులపై పెడితే బాగుంటుందన్నారు.

**ఆకట్టుకున్న నృత్య ప్రదర్శనలు :**

ఎల్కేజీ నుంచి పదవ తరగతి చదువుతున్న విద్యార్థులు చేసిన నృత్య ప్రదర్శనలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల నిర్వాహకులు జి సుబ్బారావు – అంజనీ దేవి, ఎం. రాంబాబు యాదవ్, ప్రిన్సిపల్ గిరిజాదేవి, వైస్ ప్రిన్సిపల్ అప్సర్ షాహిన్, డాన్స్ టీచర్లు లావణ్య, తులసి, ఉపాధ్యాయ బృందం నరేందర్, నమ్రత, సాజీద్, రేష్మ లతోపాటు గుర్తింపు పొందిన ప్రైవేటు పాఠశాలల యాజమాన్య సంఘం రంగారెడ్డి జిల్లా నాయకులు డాక్టర్ ఎం సంజీవ , ఎ. యాదగిరి, రాజేంద్రనగర్ మండల అధ్యక్షులు ఎం. ప్రభాకర్ చారి , నర్సింహారెడ్డి, ఎస్ ఆర్ రజనీకాంత్ , ఏపీ చారి, బోయ లక్ష్మణ్, ఆనందరావు, ప్రకాష్ సింగ్, సందీప్ , రాజు , వెంకటేశ్వర్లు, సుధాకర్ , నాగేశ్వరరావు, విజయలక్ష్మి , సునంద, బీఆర్ఎస్ రాజేంద్రనగర్ డివిజన్ అధ్యక్షుడు పోరెడ్డి ధర్మారెడ్డి , మహిళా విభాగం అధ్యక్షురాలు ఎం యాదమ్మ యాదవ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కరణం నారాయణ ముదిరాజ్, పి ఉమామహేశ్వరి , విశ్రాంత ఉద్యోగుల సంఘం నాయకులు డాక్టర్ వి శ్రీరాములు, సీనియర్ పాత్రికేయులు అప్పారెడ్డిగూడెం భీమయ్య తదితరులు పాల్గొన్నారు.




రాజేంద్రనగర్లో మొహమ్మద్ ముర్తుజా అలీ ఇచ్చిన ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్

## మహమ్మద్ ముర్తుజా అలీ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు

బుద్వేల్, ఏప్రిల్7(ప్రభాత ఉదయం):బీఆర్ఎస్ రంగారెడ్డి జిల్లా మైనారిటీ సీనియర్ నాయకుడు, రాజేంద్రనగర్ నివాసి మహమ్మద్ ముర్తుజా అలీ ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం రాజేంద్రనగర్ జామా మసీదు ఆవరణలో ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ విందులో రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్ పాల్గొన్నారు . ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ, రంజాన్ మాసం ఎంతో పవిత్ర మాసమని 30 రోజుల పాటు ఉపవాసం ఉండే ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయడం ద్వారా పుణ్యం లభిస్తుందన్నారు. బీఆర్ఎస్ నాయకుడు మహమ్మద్ ముర్తుజా అలీ గత చాలా సంవత్సరాలుగా ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందులు ఏర్పాటు చేస్తూ ఉంటారని, ఆయన కుటుంబానికి మేలు చేయాలని అల్లాను ప్రార్థిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా మహమ్మద్ ముర్తుజా అలీ మాట్లాడుతూ, ప్రతి సంవత్సరం రాజేంద్రనగర్ లో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయడానికి అల్లా కృప చూపుతున్నాడన్నారు. రాజేంద్రనగర్ లో 3000 పైగా ముస్లిం, హిందూ సోదరులు ఇఫ్తార్ వేడుకలకు హాజరయ్యారన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మహమ్మద్ గౌస్, సయ్యద్ వసీం , షేక్ సలాం, పోరెడ్డి ధర్మారెడ్డి , పుంజాల సాయి గౌడ్, చెన్నయ్య, ఎం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



సింఫనీ విల్లాస్ ప్రజలతో మాట్లాడుతున్న కొండా సంగీతారెడ్డి

## చేవెళ్ళ ఎంపిగా కొండా విశ్వేశ్వర్ రెడ్డిని గెలిపించాలి

బుద్వేల్, ఏప్రిల్7(ప్రభాత ఉదయం): భారతదేశ గొప్పతనాన్ని ప్రపంచ దేశాలకు చాటుతన్న ఘనత ప్రధాని నరేంద్ర మోదీకి దక్కుతుందని చేవెళ్ల బీజేపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి సతీమణి కొండా సంగీతారెడ్డి అన్నారు. రాజేంద్రనగర్ నియోజకవర్గంలో ఆదివారం పర్యటించిన ఆమె.. పలు కమ్యూనిటీల ప్రతినిధులతో సమావేశం అయ్యారు. నరేంద్ర మోదీ ప్రధానమంత్రిగా వచ్చినప్పటి నుంచి భారతదేశానికి ప్రపంచ స్థాయిలో గుర్తింపు పెరిగిందన్నారు. రష్యా, అమెరికా, బ్రిటన్, ఫ్రాన్స్, బ్రెజిల్ సహా పలు దేశాల అధిపతులు నరేంద్రమోదీ పాలనాదక్షతను కొనియాడుతున్నారని కొండా సంగీతారెడ్డి తెలిపారు. శాస్త్రసాంకేతిక రంగాల్లోనూ నరేంద్ర మోదీ పాలనదక్షత, ముందు చూపుతో భారతదేశం అగ్రరాజ్యాల సరసన నిలిచిందని ఆమె చెప్పారు. విజయవంతమైన పారిశ్రామిక వేత్తగా నిరూపించుకున్న కొండా విశ్వేశ్వర్ రెడ్డి సామాన్య ప్రజలకు సేవ చేయాలనే సంకల్పంతోనే రాజకీయాల్లో వచ్చారన్నారు. గతంలో ఆయన ఎంపీగా ఉన్నప్పుడు చేవెళ్ల ప్రాంత అభివృద్ధికి కొండా విశ్వేశ్వర్ రెడ్డి చేసిన కృషిని ఆమె వివరించారు. వచ్చే ఎన్నికల్లోనూ ప్రజలంతా కొండా విశ్వేశ్వర్ రెడ్డికి అండగా ఉండి గెలిపించాలని కొండా సంగీతారెడ్డి కోరారు. అనంతరం కమ్యూనిటీ సభ్యుల కొండా సంగీతారెడ్డిని శాలువాతో సత్కరించి.. కొండా విశ్వేశ్వర్ రెడ్డికి గెలుపుతో భాగమవుతామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అత్తాపూర్ లోని సింఫనీ గేటెడ్ కమ్యూనిటీ ప్రజలు, బీజేపీ చేవెళ్ల పార్లమెంట్ కన్వీనర్ ఎన్. మల్లారెడ్డి, అత్తాపూర్ డివిజన్ బీజేపీ అధ్యక్షులు ఎస్. విజయ్ కుమార్, అత్తాపూర్ కార్పొరేటర్ ఎం. సంగీత గౌరీ శంకర్, కొండ గౌతమి రెడ్డి, వినోద్ కుమార్ , మరియు అగర్వాల్ సమాజ్ కమిటీ దామోదర్, నరేష్, సంతోష్ జాజు, ప్రమోద్ పాల్గొన్నారు.

## మహమ్మద్ ఫయీమ్ ఖురేషీ ఆధ్వర్యంలో రాజేంద్రనగర్‌లో ఇఫ్తార్ విందు



హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ కి ఖర్జూర పండ్లు తినిపిస్తున్న ప్రముఖ క్రికెటర్, కాంగ్రెస్ పార్టీ నాయకుడు మహమ్మద్ అజహారుద్దీన్



మహమ్మద్ ఫయీమ్ ఖురేషికి ఖర్జూర పండు తినిపిస్తున్న అజహారుద్దీన్



మహమ్మద్ ఫహీమ్‌ఖురేషికి ఖర్జూర పండు తినిపిస్తున్న చేవెళ్ల ఎంపీ డాక్టర్ గడ్డం రంజిత్ రెడ్డి

బుద్వేల్, ఏప్రిల్7(ప్రభాత ఉదయం) : తెలంగాణ రాష్ట్ర మైనారిటీ గురుకుల విద్యాసంస్థల వైస్ చైర్మన్ మహమ్మద్ ఫహీమ్ ఖురేషి ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి రాజేంద్రనగర్ సర్కిల్ శివరాంపల్లిలోని ఎస్ఎన్ సీ కన్వెన్షన్ లో ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ను ఏర్పాటు చేశారు. ఇఫ్తార్ విందులో రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ, చెవెళ్ళ ఎంపీ డాక్టర్ గడ్డం రంజిత్ రెడ్డి , ప్రముఖ క్రికెటర్, కాంగ్రెస్ నాయకుడు అజహారుద్దీన్, తెలంగాణ డైరీ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ బి. జ్ఞానేశ్వర్ ముదిరాజ్, వివిధ కార్పొరేషన్ ల చైర్మన్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

**చేవెళ్ల ఎంపీ గడ్డం రంజిత్ రెడ్డితో మజ్లీస్ అధినేత అసదుద్దీన్ ఓవైసీ భేటీ**

ఇఫ్తార్ విందులో పాల్గొన్న చేవెళ్ల ఎంపీ డాక్టర్ గడ్డం రంజిత్ రెడ్డి తో మజ్లీస్ అధినేత, హైదరాబాద్ పార్లమెంట్ సభ్యుడు అసదుద్దీన్ ఓవైసీ భేటీ అయ్యారు. వారు కొద్దిసేపు మాట్లాడుకున్నారు.

**ఇఫ్తార్ విందులో పాల్గొన్న వేలాది మంది ముస్లిం, హిందూ సోదరులు**

మహమ్మద్ ఫహీమ్ ఖురేషి ఇచ్చిన ఇఫ్తార్ విందులో వేలాది మంది ముస్లిం, హిందూ సోదరులు పాల్గొన్నారు. రాజేంద్రనగర్ నియోజకవర్గం చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కె. ప్రభాకర్ రెడ్డి, సానెం శ్రీనివాస్ గౌడ్, విపి లలిత్ , జల్ పల్లి నరేందర్ మహమ్మద్ ఖాలెద్, తదితరులు పాల్గొన్నారు




ఇఫ్తార్ విందులో పాల్గొన్న ముస్లిం సోదరులతో తెలంగాణ రాష్ట్ర డైరీ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ బి జ్ఞానేశ్వర్ ముదిరాజ్ , కాంగ్రెస్ పార్టీ నాయకులు సానెం శ్రీనివాస్ గౌడ్ తదితరులు



ఇఫ్తార్ విందులో పాల్గొన్న మంత్రి పొన్నం ప్రభాకర్



జ్ఞానేశ్వర్ ముదిరాజ్

## విందులో జేబుదొంగ హల్ చల్..



రాజేంద్రనగర్,ఏప్రిల్ 07(ప్రభాత ఉదయం) ఇఫ్తార్ విందులో ఓ దొంగ హల్చల్ చేశాడు. ఫోన్లతో పాటు నగదును అపహరించాడు. ఈ ఘటనకు సంబంధించిన వివరాలు..రాజేంద్రనగర్ సర్కిల్ శివరాంపల్లిలోని ఎస్ ఎన్ సి కన్వెన్షన్ హాల్ లో రాష్ట్ర మైనార్టీ రెసిడెన్షియల్ విభాగం చైర్మన్ ఫయీమ్ ఖురేషి ఆధ్వర్యంలో ఆదివారం సాయంత్రం ఇఫ్తార్ విందును ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి మైనారిటీ పెద్దలతో పాటు నలుగురు రాజకీయ ప్రముఖులు హాజరై ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అయితే సందట్లో సడే మియా అన్న చందంగా ఓ దొంగ విందులో తన చేతివాటం ప్రదర్శించాడు. ఇఫ్తార్ విందులో హడావిడి ఉండగా విఐపిలతో కలిసి స్టేజీ ఎక్కిన కేటుగాడు వారి జేబులకే కన్నం వేశాడు. 8 ఫోన్ లతో పాటు భారీగా నగదు కొట్టేసి జరుకుండుండగా కొంతమంది చూసి పట్టుకున్నారు. జేబు దొంగకు దేహశుద్ధి చేసి అతని జేబులో తనిఖీ చేయగా 50 వేలు నగదు గుర్తించారు. నిందితుడని రాజేంద్రనగర్ పోలీసులకు అప్పగించగా వెంటనే అక్కడి నుంచి పోలీస్ స్టేషన్ కు తరలించారు.

## ప్రజల ఆశీర్వాదంతో మళ్లీ మోడీ ప్రధాని కావడం ఖాయం

రాజేంద్రనగర్,ఏప్రిల్ 07(ప్రభాత ఉదయం) ప్రధాని నరేంద్ర మోడీ ముచ్చటగా మూడోసారి ప్రధాని అవుతారనిహారాజేంద్రనగర్ నియోజకవర్గ కంటెస్టెంట్ ఎమ్మెల్యే,డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి అన్నారు. పార్లమెంట్ ఎన్నికలలో భాగంగా చేవెళ్ల బీజేపీ ఎంపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డికి మద్దతుగా ఆదివారం మైలార్ దేవులపల్లి డివిజన్ బాబుల్ రెడ్డినగర్ లో ఇంటింటికి తిరుగుతూ నరేంద్ర మోడీ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు వివరించారు. బిజెపికి ఓటు వేసి చేవెళ్ల అభ్యర్థి కొండ విశ్వేశ్వర్ రెడ్డిని గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా తోకల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ... ఈ విషయంలో ఎవరికీ ఎలాంటి అనుమానం అవసరం లేదన్నారు. ప్రజల ఆశీర్వాదంతో మళ్లీ మోడీ ప్రధాని కావడం ఖాయమని చెప్పారు. భారత దేశాన్ని విశ్వగురువుగా నిలబెట్టాలనే అకుంఠిత దీక్షతో దేశ యోగక్షేమానికి అంకితమైన ప్రధానమంత్రి నరేంద్ర మోడీని గెలిపించాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. పదేళ్లలో ఒక్క అవినీతి లేకుండా అభివృద్ధి ఎలా చేసుకోవాలనే మోదీ నిరూపించారని తెలిపారు. ప్రపంచంలో అత్యంత ప్రజాదరణ కలిగిన భారతీయ జనతా పార్టీ అని తెలిపారు. నరేంద్ర మోడీ పేద ప్రజల కోసం ప్రవేశపెట్టిన పథకాలను ఇంటింటికీ వివరించి చైతన్య పరచడం జరిగిందని తెలిపారు. కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి చేవెళ్ల బీజేపీ ఎంపీ అభ్యర్థి కొండా విశ్వేరర్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను



చాయ్ దుకాణంలో కమలం గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థిస్తున్న కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి



ప్రేమావతి పేటలో ప్రచారం నిర్వహిస్తున్న కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి

అభ్యర్థించారు. బిజెపిని గెలిపిస్తే భారత దేశంలో అభివృద్ధి పథంలో ముందుంటుందని వివరించారు. ప్రజల ఆశీర్వాదంతో చేవెళ్ల ఎంపీ అభ్యర్థి కొండ విశ్వేశ్వర్ రెడ్డి అత్యంత భారీ మెజారిటీతో గెలుస్తారని,చేవెళ్లలో బిజెపి పార్టీ జెండా ఎగరడం ఖాయమని వారు ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ అసెంబ్లీ కన్వీనర్ పొన్నముని మల్లేష్ యాదవ్,డివిజన్ అధ్యక్షుడు అడిగే జనార్ధన్,రావుల భాస్కర్,సంతుగాడ్,సిహెచ్ వెంకటరమణ,గోపాల్ నాయక్,కోవ్వాకుల బాబు రమేష్ రెడ్డి,మహేందర్ రెడ్డి,చెన్నమ్మ, రాజలింగం,రాజ్ కుమార్,రామారావు,బొల్లా రామకృష్ణ,పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 11న విగ్రహ ఏర్పాటు కమిటీ ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతి రావు పూలే జయంతి వేడుకలు




పోతురాజు యాదయ్య మాదిగ

బుద్వేల్, ఏప్రిల్7(ప్రభాత ఉదయం) : రాజేంద్రనగర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో ఈనెల 11న ఉదయం 9 గంటలకు మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహ ఏర్పాటు కమిటీ ఆధ్వర్యంలో పూలే జయంతి వేడుకలను నిర్వహించనున్నట్లు విగ్రహ ఏర్పాటు వ్యవస్థాపక అధ్యక్షుడు పోతురాజు యాదయ్య మాదిగ ఓ ప్రకటనలో తెలిపారు. రాజేంద్రనగర్ పట్టణానికి చెందిన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ , అగ్రవర్ణాలలోని సామాజిక స్పృహ కలిగిన ప్రతి ఒక్కరు పాల్గొనాలని కోరారు. రాజేంద్రనగర్లో పూలే విగ్రహాన్ని పోతురాజు యాదయ్య మాదిగ నాయకత్వంలో కమిటీ సభ్యులు క్యాసారం శంకర్ రావు మాదిగ, డాక్టర్ వి. శ్రీ రాములు , కనకమామిడి జంగయ్య , పెండ్యాల శ్రీనివాస్, వేముల శ్రీనివాస్ , కె. రఘు గౌడ్ , దివంగత వి రామ్మోహన్ ల ఆధ్వర్యంలో నవజ్యోతి యూత్ క్లబ్ సహకారంతో ఏర్పాటు చేసుకున్నామని గుర్తు చేశారు.

## కర్ణాటక మద్యం స్వాధీనం



గద్వాల,ఏప్రిల్ 7(ప్రభాత ఉదయం)కర్ణాటక నుంచి అక్రమంగా మద్యం తరలిస్తున్న ఓ వ్యక్తిని గట్టు పోలీసులు పట్టుకున్నారు. గట్టు ఎస్ఐ రామకృష్ణ తెలిపిన వివరాలిలా ఉన్నాయి. కర్ణాటక రాష్ట్రానికి చెందిన బోయ రంగన్న అనే వ్యక్తి కర్ణాటక నుంచి తెలంగాణకు అక్రమంగా మద్యాన్ని తరలిస్తున్నట్లు సమాచారం అందడంతో ఆదివారం గట్టు పోలీసులు బలిగెర చెక్ పోస్టులో ఆటోను తనిఖీ చేశారు. ఈ క్రమంలో 129.6 లీటర్ల కర్ణాటక మద్యం స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ వెల్లడించారు.

# కాంగ్రెస్ పార్టీ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేసే ప్రభుత్వం

## టీపీసీసీ అధికార ప్రతినిధి డాక్టర్ సత్యం శ్రీరంగం



కూకట్‌పల్లి, ఏప్రిల్ 7 (ప్రభాత ఉదయం): కూకట్ పల్లి నియోజకవర్గం బాలానగర్ ఆదివారం జరిగిన హ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మహిళా కాంగ్రెస్ విస్తృత స్థాయి సమావేశం, మరియు బాలానగర్ డివిజన్ అధ్యక్షులు మధు గౌడ్ ఆధ్వర్యంలో కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా మల్కాజ్ గిరి పార్లమెంటు అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి కుమారుడు పట్నం రెనీష్ రెడ్డి హాజర య్యారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి నియోజకవర్గ ఇంచార్జి బండి రమేష్, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం పాల్గొన్నారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల సమయంలో తుక్కుగూడలో విడుదల చేసిన ఆరు గ్యారెంటీల మేనిఫెస్టో ప్రజలను ఆకట్టుకుం దని, దీంతో ప్రజలు కాంగ్రెస్ ను నమ్మి ఓటేసి గెలిపించారన్నారు. వారి నమ్మకాలను కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన 100 రోజులలోనే ఐదు గ్యారెంటీలను అమలు చేయడం జరిగింద న్నారు. అంతే కాకుండా తుక్కుగూడ బహిరంగ సభలో రాహుల్ గాంధీ ఆవిష్కరించిన మేనిఫెస్టోలో నారి న్యాయ్ కూడా ఉందని అంటే మహిళలకు న్యాయం చేయడంలో భాగంగా పేద కుటుంబంలోని మహిళలకు ఏడాదికి రూ.లక్షలు ఆర్థిక సహాయాన్ని అందిస్తామని హామీ ఇచ్చారని, మహిళల శ్రేయస్సు కోసం కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ అంటేనే ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేసే ప్రభుత్వం అన్నారు. గత పార్లమెంటు ఎన్నికల్లో ఎంపీగా రేవంత్ రెడ్డిని ఘన విజయంతో గెలిపించినట్లుగా ప్రస్తుత కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి సునీత మహేందర్ రెడ్డి ని కూడా గెలిపించాలని కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కూకట్ పల్లి నియోజకవర్గ బ్లాక్ అధ్యక్షులు, డివిజన్ అధ్యక్షులు, మహిళా బ్లాక్ అధ్యక్షులు, మహిళా అధ్యక్షురాళ్లు, మహిళా కాంగ్రెస్, యూత్ కాంగ్రెస్ మరియు నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.




చలివేంద్రం ప్రారంభిస్తున్న జలమండలి ఎండి సుదర్శన్ రెడ్డి

# నగర ప్రజలకు మంచినీటి ఇబ్బందులు లేకుండా ప్రత్యేక ఏర్పాటు

### జలమండలి ఎండి సుదర్శన్ రెడ్డి

### జలమండలి ఆధ్వర్యంలో చలివేంద్రాల ఏర్పాటు

### ప్రారంభించిన ఎండీ సుదర్శన్ రెడ్డి

హైదరాబాద్, ఏప్రిల్7(ప్రభాత ఉదయం) నగర ప్రజలకు వేసవిలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా మంచినీటి సరఫరా అందించటానికి ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నామని జలమండలి ఎండి సుదర్శన్ రెడ్డి అన్నారు. వేసవి దృష్ట్యా... పాదచారులు, ప్రయాణికుల దాహార్తి తీర్చేందుకు జలమండలి సిద్ధమైంది. ఇందులో భాగంగా చలివేంద్రాలను ఏర్పాటు చేసింది. బసవతారకం, మెహెదీపట్నం రైతు బజార్ దగ్గర ఏర్పాటు చేసిన చలివేంద్రాలను ఎండీ సుదర్శన్ రెడ్డి లాంఛనంగా ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా జలమండలి ఎండీ సుదర్శన్ రెడ్డి మట్లాడుతూ.. రోజురోజుకీ పెరుగుతోన్న ఎండల వల్ల నగరంలోని పాదచారులు, ప్రయాణికుల దాహార్తిని తీర్చాలని జలమండలి నిర్ణయించినట్టు తెలిపారు. ఇందులో భాగంగానే నగరంలోని పలు ఆసుపత్రులు, బస్టాండ్, జన సంచారం ఎక్కువగా ఉండే ఇతర ప్రాంతాల్లో చలివేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు. ఈ రోజు రెండు కేంద్రాలను ప్రారంభించినట్టు పేర్కొన్నారు. మిగతా ప్రాంతాల్లోనూ ఏర్పాటు చేసేందుకు అనువైన ప్రదేశాలను గుర్తించాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. విడతల వారీగా మిగతా ప్రాంతాల్లో ఏర్పాటు చేస్తామన్నారు. రాబోయే కాలంలో జలమండలి ఏర్పాటు చేసిన చలివేంద్రాలకు మంచి ఆదరణ వస్తే.. వాటిని ఏడాది పొడుగునా నిర్వహించడానికి సిద్ధంగా ఉన్నట్లు వెల్లడించారు. ఏవైనా స్వచ్ఛద సంస్థలు చలివేంద్రాల ఏర్పాటుకు ముందుకు వస్తే.. వారికి ట్యాంకర్ ద్వారా ఉచితంగా నీరు సరఫరా చేస్తామని వివరించారు. దీని కోసం ఆయా డివిజన్ల అధికారుల్ని సంప్రదించాలని సూచించారు. రంజాన్ నేపథ్యంలో మసీదులు ఉన్న ప్రాంతాల్లో నీటి సరఫరా, మురుగునీటి నిర్వహణలో ఎలాంటి ఇబ్బందీ లేకుండా చూడాలన్నారు. అవసరం మేరకు మసీదులకు ట్యాంకర్ల ద్వారా నీరు సరఫరా చేయాలన్నారు. ఆయా ప్రాంతాల్లో సీవరేజి ఓవర్ ఫ్లో లేకుండా చూడాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ ఆపరేషన్స్-1 అజ్మీరా కృష్ణ, సీజీఎం వినోద్ భార్గవ, జీఎంలు హరి శంకర్, మహేందర్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.




# అల్లాపూర్ డివిజన్‌లో మౌలిక సదుపాయాలు కల్పించి ఆదర్శ డివిజన్‌గా తీర్చిదిద్దాము

### పార్లమెంట్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి ని అత్యధిక మెజార్టీతో గెలిపించుకుందాం:ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు...

కూకట్‌పల్లి, ఏప్రిల్ 7 (ప్రభాత ఉదయం) అల్లాపూర్ డివిజన్ ప్రజలకు కావలసిన అనేక మౌలిక సదుపాయాలు కల్పించి ఆదర్శ డివిజన్ గా తీర్చిదిద్దామని కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. ఆదివారం కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, బిఆర్ఎస్ పార్టీ మల్కాజ్గిరి ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి గెలిపే లక్ష్యంగా అల్లా పూర్ డివిజన్ లో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా రాగిడి లక్ష్మారెడ్డి ని పరిచయం చేస్తూ కూకట్ పల్లి నియోజకవర్గం నుంచి అత్యధిక మెజారిటీతో బిఆర్ఎస్ ఎంపీని గెలిపించుకుందామని పిలుపునిచ్చారు. ఎన్నోవేల కోట్ల రూపాయలతో బి.ఆర్.ఎస్ పార్టీ హయంలో నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ కూకట్ పల్లి నియోజకవర్గంతో పాటు తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలోనే అగ్ర గామి రాష్ట్రంగా నిలబెట్టారని గుర్తు చేశారు. ఒకప్పుడు అల్లాపూర్ డివిజన్ ఏ విధంగా ఉంది నేడు అన్ని మౌలిక సదుపాయాలతో అల్లాపూర్ డివిజన్ ఆదర్శ డివిజన్ గా మారిందని గుర్తు చేశారు. వర్షం వస్తే ఈ ప్రాంతంలో వెళ్లాలంటే ప్రజలు ఎన్నో ఇబ్బందులు పడేవారని నేడు ఎక్కడ చూసినా సిసి రోడ్లతో అల్లాపూర్ డివిజన్ అత్యంత సుందరంగా మారడమే కాకుండా ఇండోర్ స్టేడియంలు, పార్కులు, కమ్యూనిటీ హాల్స్ తో అల్లాపూర్ డివిజన్ ను తీర్చిదిద్దామని గుర్తు చేశారు. నాళాలు అభివృద్ధి పరిచేందుకు నిధులు కేటాయించామని ఇప్పటికే ఆ పనులు కూడా జరుగుతున్నాయని తెలిపారు. చేసిన అభివృద్ధికి మనం ఓట్లు వేసి బి ఆర్ ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డికి అత్యధిక మెజారిటీ ఇద్దామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ సభీయ గౌసుద్దీన్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రాణాలు తీస్తున్న ఈత సరదాలు

గద్వాల,ఏప్రిల్ 7(ప్రభాత ఉదయం)ఈత సరదాలు ప్రాణాలు తీస్తున్నాయి. ఈత మంచి వ్యాయామం. ఆరోగ్యకరం. కానీ.. ఈత నేర్చుకోకుండా నీటిలో దిగడం ప్రమాదకరం. జోగులాంబ గద్వాల జిల్లాలో పలు మండలాలలో ఉన్న బావులు, చెరువులు, కుంటలు, జలాశయాలలో పెద్దలు, పిల్లలు అనే తేడాలు లేకుండా ఈత కొట్టడానికి వెళుతున్నారు. ఎండలు మండిపోవడంతో సేదతీరడానికి ఈత కోసం వెళ్తూ కానరాని లోకాలకు తరలుతున్నారు. చిన్నారులు, యువత ఈత సరదా పలువురి కుటుంబాల్లో విషాదం నింపుతోంది. ఈత రాకపోవడం, ప్రమాదకర ప్రదేశాల హెచ్చరికలు లేకపోవడంతో స్నేహితులతో కలిసి నీటి వనరుల వద్దకు వెళ్లే పిల్లలు, యువకులు ప్రమాదాలను అంచనా వేయలేక ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారు. కొద్దిపాటి నిర్లక్ష్యం, అలసత్వం కారణంగా ప్రాణాలు నీటిలో కలిపి వేసుకుంటూ వారి వారి కుటుంబాలలో విషాదాలు మిగిలిస్తున్నారు. విద్యార్థులకు ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు తగిన అవగాహన కల్పించాలి. వారి కదలికలపై నిఘా ఉంచాలి. మరీ ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలవారు ఎక్కువ శ్రద్ధ పెట్టాలి

### ఏప్రిల్,మార్చి నెలలో విషాదాలు

ఏప్రిల్ 2వ తేదిన ధరూర్ మండలం గార్లపాడు గ్రామంలో మమత(11) బాలిక ఈత కోసం వెళ్లి బావిలో పడి మృతి చెందింది. మార్చి 20న మల్దకల్ మండల పరిధిలోని ఉలిగేపల్లి గ్రామంలో బోయ వీరేందర్(13) ఈతకు వెళ్లి బావిలోపడి మృతి చెందాడు. మార్చి 16న అయిజ మండలం మూగోనిపల్లి గ్రామంలో కుర్వ నరేష్(10) అనే బాలుడు స్నేహితులతో కలిసి గ్రామ శివారులో ఉన్నా వ్యవసాయ బావిలో ఈతకు వెళ్లి బావి పై నుండి బావిలోకి దూకి మృతిచెందాడు.

### నిఘా ఉంచాలి..

వేసవిలో పిల్లల కదలికలపై తల్లిదండ్రులు నిఘా వేయాలి. బడిలో ఉపాధ్యాయులు అవగాహన పెంచాలి. వేసవిలో సాధారణంగా ఒంటిపూట బడులు ఉంటాయి. ఆ తరువాత సెలవులు కూడా వస్తాయి. దీంతో మధ్యాహ్న సమయంలో స్నేహితులతో కలిసి ఈతకు వెళ్లేందుకు విద్యార్థులు ఆసక్తి చూపుతారు.

ఈత రానికారణంగా గట్టుమీద ఉండేవారు సైతం, ఆగలేక కాసేపటికి నీటిలో దిగుతున్నారు. ఇదే సమయంలో ప్రమాదాలు జరుగుతున్నాయి. చెరువులు, వంకలు, వ్యవసాయ బోరుబావులు ప్రమాదాలకు నిలయాలు అవుతున్నాయి. ఈత నేర్పించడం ద్వారా ప్రమాదాల బారిన పడకుండా కాపాడుకోవచ్చు.

ఈత వచ్చినా, చెరువులు, వంకల్లో దూకడం ద్వారా అడుగున ఉండే బురదలో చిక్కుపోయి కూడా కొందరు ప్రాణాలు వదులుతున్నారు. ఈత వచ్చినా, ఉధృతంగా పారే నీటిలో దూకడం కూడా ప్రమాదకరమే. ఈ అంశాలపై చిన్నారులకు అవగాహన కల్పించాల్సిన బాధ్యత ఉపాధ్యాయులు, తల్లిదండ్రులపై ఉంది.

సాధ్యమైనంత వరకూ చెరువులు, వాగులు, వంకలు, బావుల వైపు చిన్నారులు వెళ్లకుండా చూసుకోవాలి. లేదంటే అనుకోని ప్రమాదాలు జీవితకాలపు విషాదాన్ని నింపుతాయి.




# ప్రతి ఒక్కరూ వ్యాయామం చేయడంతో సంపూర్ణ ఆరోగ్యం

### డాక్టర్ కృష్ణ చైతన్య రావు

కూకట్‌పల్లి, ఏప్రిల్ 7 (ప్రభాత ఉదయం) ప్రస్తుత మనిషి యాంత్రిక జీవితంలో వ్యాయామం చేయడం వలన తమ ఆరోగ్యాలను కాపాడుకోవచ్చని డాక్టర్ కృష్ణ చైతన్య రావు అన్నారు. వరల్డ్ హెల్త్ డే సందర్భంగా కూకట్పల్లి లోని మై హెల్త్ హాస్పిటల్ ఆధ్వర్యంలో 5కే మాథరన్ నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ పాల్గొని జెండా ఊపి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాక్స్ హెల్త్ హాస్పిటల్ డైరెక్టర్ కృష్ణ చైతన్య రావు మాట్లాడుతూ ప్రస్తుత రోజుల్లో ప్రతి మనిషి ఆరోగ్యపరంగా గుండె సమస్యలు, కిడ్నీ సమస్యలు, ఆడవాళ్లు గైనకాలజీ సమస్యలతో బాధపడుతున్నారని వాటిని అరికట్టాలంటే ప్రతి ఒక్కరూ ప్రతిరోజు వ్యాయామాలు చేయడము రన్ చేయడం వల్ల ఆరోగ్య సమస్యల నుంచి తప్పించుకునే అవకాశం ఉందని తెలియజేశారు. అదేవిధంగా డాక్టర్ స్నేహ రెడ్డి మాట్లాడుతూ గుండె సమస్యలు కిడ్నీ సమస్యలతో బాధపడుతున్నారని దానికి కారణం ఎలాంటి వ్యాయామం చేయకుండా ఉండడం వల్ల బరువు పెరిగి సమస్యలు ఎదురవుతున్నాయని, ప్రతిరోజు వ్యాయామం చేయడం వలన రన్నింగ్ చేయడం వలన సమస్యలను నిర్మూలించవచ్చని అన్నారు. దానికి అనుగుణంగానే వరల్డ్ హెల్త్ డే సందర్భంగా మై హెల్త్ హాస్పిటల్ ఆధ్వర్యంలో 5కె రన్ నిర్వహించామని అన్నారు. ఈ కార్యక్రమంలో 5కే రన్ లో గెలిచిన డాక్టర్ కిరణ్, శ్రీనివాసులకు మెడల్ అందజేసి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ జయంత్ రెడ్డి, డాక్టర్ ప్రేమ్ కుమార్ రెడ్డి, అన్వేష్ చౌదరి, భాస్కరరావు, శిరీష తదితరులు పాల్గొన్నారు.


# కాంగ్రెస్ పార్టీ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేసే ప్రభుత్వం

## టీపీసీసీ అధికార ప్రతినిధి డాక్టర్ సత్యం శ్రీరంగం

కూకట్‌పల్లి, ఏప్రిల్ 7 (ప్రభాత ఉదయం) కూకట్ పల్లి నియోజకవర్గం బాలానగర్ ఆదివారం జరిగిన హ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మహిళా కాంగ్రెస్ విస్తృత స్థాయి సమావేశం, మరియు బాలానగర్ డివిజన్ అధ్యక్షులు మధు గౌడ్ ఆధ్వర్యంలో కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా మల్కాజ్ గిరి పార్లమెంటు అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి కుమారుడు పట్నం రెనీష్ రెడ్డి హాజర య్యారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి నియోజకవర్గ ఇంచార్జి బండి రమేష్, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం పాల్గొన్నారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల సమయంలో తుక్కుగూడలో విడుదల చేసిన ఆరు గ్యారెంటీల మేనిఫెస్టో ప్రజలను ఆకట్టుకుం దని, దీంతో ప్రజలు కాంగ్రెస్ ను నమ్మి ఓటేసి గెలిపించారన్నారు. వారి నమ్మకాలను కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన 100 రోజులలోనే ఐదు గ్యారెంటీలను అమలు చేయడం జరిగింద న్నారు. అంతే కాకుండా తుక్కుగూడ బహిరంగ సభలో రాహుల్ గాంధీ ఆవిష్కరించిన మేనిఫెస్టోలో నారి న్యాయ్ కూడా ఉందని అంటే మహిళలకు న్యాయం చేయడంలో భాగంగా పేద కుటుంబంలోని మహిళలకు ఏడాదికి రూ.లక్షలు ఆర్థిక సహాయాన్ని అందిస్తామని హామీ ఇచ్చారని, మహిళల శ్రేయస్సు కోసం కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ అంటేనే ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేసే ప్రభుత్వం అన్నారు. గత పార్లమెంటు ఎన్నికల్లో ఎంపీగా రేవంత్ రెడ్డిని ఘన విజయంతో గెలిపించినట్లుగా ప్రస్తుత కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి సునీత మహేందర్ రెడ్డి ని కూడా గెలిపించాలని కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కూకట్ పల్లి నియోజకవర్గ బ్లాక్ అధ్యక్షులు, డివిజన్ అధ్యక్షులు, మహిళా బ్లాక్ అధ్యక్షులు, మహిళా అధ్యక్షురాళ్లు, మహిళా కాంగ్రెస్, యూత్ కాంగ్రెస్ మరియు నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.




# శ్రీశ్రీశ్రీ భ్రమరాంబిక, మల్లికార్జున స్వామి దీవెనలు ప్రజాలందరిపై ఉండాలి

### శేరిలింగంపల్లి నియోజకవర్గ ఇన్చార్జ్ జగదీశ్వర్ గౌడ్

కూకట్‌పల్లి, ఏప్రిల్ 7 (ప్రభాత ఉదయం): శ్రీశ్రీశ్రీ భ్రమరాంబిక సమేత మల్లికార్జున స్వామి వార్ల కల్యాణం ఆదివారం శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలో నల్లగండ్ల గ్రామంలోని శ్రీ భ్రమరాంబిక, మల్లికార్జున స్వామి ఆలయంలో ఘనంగా నిర్వహించారు. ఆలయ ధర్మకర్త ఆధ్వర్యంలో నిర్వహించిన కళ్యాణానికి శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జగదీశ్వర్ గౌడ్, హఫీజ్పేట్ డివిజన్ కార్పొరేటర్ పూజిత జగదీశ్వర్ గౌడ్ ముఖ్య అతిథులుగా హాజరై ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కల్యాణం విశిష్టత తెలియచేస్తూ ఒగ్గు కథలు, పోతురాజుల విన్యాసాల నడుమ భక్తులు స్వామివారికి బోనాలు సమర్పించారు. ఈ కల్యాణంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యవహారాల ప్రధాన సలహాదారులు వేం నరేందర్ రెడ్డి, చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు డాక్టర్.జి.రంజిత్ రెడ్డి, కూకట్ పల్లి నియోజకవర్గ ఇంచార్జ్ బండి రమేష్, ఎంబిసి డెవలప్మెంట్ చైర్మన్ జేరిపేటి జైపాల్, తెలంగాణ సోషల్ మీడియా చైర్మన్ మన్నే సతీష్, నాయకులు, శేరిలింగంపల్లి నియోజకవర్గ నాయకులు, ప్రజలు, మహిళలు, భారిసంఖ్యలో పాల్గొని పూజలు నిర్వహించారు.



# చేవెళ్ల గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయం

### రాజేంద్రనగర్ కాంగ్రెస్ ఇంచార్జ్ కస్తూరి నరేందర్

### సీనియర్ నాయకులు ఇంద్రపాల్ రెడ్డి ని కలిసిన కస్తూరి నరేందర్

రాజేంద్రనగర్, ఏప్రిల్ 7(ప్రభాత ఉదయం) చేవెళ్ల గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమని రాజేంద్రనగర్ అసెంబ్లీ నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జ్ , మణికొండ మున్సిపల్ చైర్మన్ కస్తూరి నరేందర్ అన్నారు. ఆదివారం ఇటీవల భారత్ రాష్ట్ర సమితి పార్టీకి రాజీనామా చేసిన సీనియర్ నాయకులు సామా ఇంద్రపాల్ రెడ్డిని ఉ ప్పరపల్లి లోని ఆయన స్వగృహంలో కస్తూరి నరేందర్ కలిసి ప్రస్తుత రాజకీయాలపై చర్చించారు. ఈ సందర్భంగా కస్తూరి నరేందర్ మాట్లాడుతూ... సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో అసెంబ్లీ ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తూ ముందుకు వెళ్తున్నారన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు పట్టం కట్టడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ కేవీస్ దయానంద్, స్థానిక నాయకులు జాలిగం చిత్తారి, సీనియర్ నాయకులు బాల పోచయ్య, తదితరులు ఉన్నారు.



రాజేంద్రనగర్ కాంగ్రెస్ ఇంచార్జ్ కస్తూరి నరేందర్ తో సమావేశమైన ఇంద్రపాల్ రెడ్డి

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of DBC Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: KOTLA CHANDRA KANTH. “RNI. Title- Code: TELTEL12231**. Cell: 9705231654.